http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 20 జనవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## క్యాబినెట్‌లో ముగ్గురికి

# ఉద్వాసన?

రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటింది

ఏడాదిపాటు పూర్తి క్యాబినెట్ లేకుండానే పాలన సాగించారు.


మంత్రివర్గ విస్తరణ రేపు మాపు అంటూ కాలయాపనే జరుగుతోంది.

ఇక ఏడాది పాలనపై ఇటీవల సర్వే చేయించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఈ సర్వేలో 10 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులపై వ్యతిరేకత వ్యక్తమైనట్లు గుర్తింపు

ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికేందుకు అధిష్టానం రేంత్‌రెడ్డికి అనుమతి ఇచ్చినట్లు సమాచారం

అధిష్టానం గ్రీన్ సిగ్నల్?



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటింది. ఏడాదిపాటు పూర్తి క్యాబినెట్ లేకుండానే పాలన సాగించారు. రాష్ట్రానికి హోం మంత్రి, విద్యా శాఖ మంత్రితోపాటు పలు కీలక శాఖలకు మంత్రి లేకుండానే పాలన సాగిస్తున్నారు. ఇంకా ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణ రేపు మాపు అంటూ కాలయాపనే జరుగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తయింది. కీలక శాఖలకు మంత్రులులేకుండానే పాలన సాగింది. 18 మంత్రి పదవులకు గాను, ప్రస్తుతం 12 పదవులే భర్తీ అయ్యాయి. మరో ఆరు శాఖలు ఖాళీగా ఉన్నాయి. కీలకమైన హోం విద్యశాఖలు సీఎం వద్దే ఉన్నాయి. ఇలాంటి తరుణంలో కేబినెట్ విస్తరణ కోసం సీఎం, డిప్యూటీ సీఎం పలుమార్లు అధిష్టానం అనుమతి కోరారు. - మిగతా3లో



## నిరంతరంగా రేషన్ కార్డులు పంపిణీ

- రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం
- పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు
- దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తాం
- ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దు
- గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జనవరి 26 నుంచి రాష్ట్రంలో 3 కొత్త పథకాలు షురూ అవ్వవనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. అన్నదాతలకు రైతు భరోసా పథకంతో పాటు రైతు కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా పథకంతో ఇక ఎంతోమంది ఎదురుచూస్తోన్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కూడా అదే రోజు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు.. గ్రామాల్లో సర్వేలు చివర స్టేజ్‌కు వచ్చాయి. - మిగతా3లో

## ఆకర్షిస్తున్న పెట్టుబడి దారులు

- సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో మరో కీలక ముందడుగు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది.
- హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్ ల్యాండ్ ముందుకొచ్చింది
- 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ఆయన పర్యటన ఫలిస్తోంది. పెట్టుబడి దారులను ఆకర్షిస్తున్నారు. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. కొన్ని పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో మరో కీలక ఒప్పందం జరిగింది. హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్ ల్యాండ్ ముందుకొచ్చింది. 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్యాండ్ కీలక నిర్ణయం ప్రకటించింది. ప్రీమియం సౌకర్యాలను కోరుకునే బ్లూ-చిప్ కంపెనీలు. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను కొత్త ప్రాజెక్ట్ తీర్చనుంది. క్యాపిటల్ ల్యాండ్ కొత్త ప్రాజెక్ట్, హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. క్యాపిటల్ - మిగతా3లో



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా

- ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా మహాకుంభ మేళా
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణం
- యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయి
- అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చింది

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు వెల్లడి
- "తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది.
- లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు
- గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది

ఖమ్మం:

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి - మిగతా3లో

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



- పరుగులు పెట్టిన భక్తులు!
- అత్యంత ప్రతిష్మాత్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా
- గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం
- సిలిండర్లు పేలడంతో దగ్ధమైన గుడారాలు



## భారత్‌లో డొనాల్డ్ ట్రంప్ పర్యటన?

- మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం
- భారత్ పర్యటనపై సలహాదారులతో చర్చించిన ట్రంప్
- అమెరికా అధ్యక్ష బాధ్యతల అనంతరం భారత్‌లో
- తర్వాత చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశం

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో గంగానది తీరం వెంట ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో ఈ ఘటన జరిగింది. గుడారాల్లో వంట కోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్లు పేలడంతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగినట్టు గుర్తించారు.
సమీపంలోని గుడారాలకు ఈ మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే గుడారాల వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.
ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో సెక్టార్ 5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భోజనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్ సిలిండర్లలో పేలుళ్లు సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగ ఎగసిపడుతోంది. 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. అయినా మంటలు అన్ని వైపులా విస్తరిస్తున్నందున పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో మంటలు చెలరేగాయని అనధికారిక సమాచారం. సెక్టార్ 5లో చెలరేగిన మంటలు క్రమంగా సెక్టార్ 19, 20కి కూడా వ్యాపించాయి. బలమైన గాలి కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. సమీపంలోని టెంట్‌లను కూడా చుట్టుముట్టడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అగ్నిప్రమాదం తర్వాత జాతర ప్రాంతమంతా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, భక్తులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అధికార యంత్రాంగం ప్రకటించింది. పుకార్లను పట్టించుకోవద్దని



భక్తులను విజ్ఞప్తి చేసింది. ప్రమాదం తీవ్రత, వాటిల్లిన నష్టంపై సమాచారం వెల్లడించలేదు.

**అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందంటే..**

భక్తులు బస చేసేందుకు జాతర ప్రాంతంలో గుడారాల ఏర్పాట్లు చేశారు. టెంట్‌లో బస, భోజనానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లు ఉంటాయి. ఇక్కడ ఏదొక టెంట్‌లో ఉంచిన సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. గుడారాలు ఒక వరుసలో ఏర్పాటు చేయడంతో ప్రమాదం తర్వాత మంటలు ఒకదాని తర్వాత మరొకదానిని చుట్టుముట్టాయి.

**పరుగులు తీసిన భక్తులు**

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాలోని టెంట్ సిటీ 19వ సెక్టార్ లో ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం, ఒక్కసారిగా మంటలు, నల్లటి పొగ కమ్ముకోవడంతో భక్తులు భయంతో పరుగులు పెట్టారు. సుమారు 15 నుంచి 18 గుడారాలు పూర్తిగా దగ్ధమైనట్టు భావిస్తున్నారు.

**భక్తులను తరలించిన పోలీసులు**

పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఆ చుట్టుపక్కల గుడారాల నుంచి భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తొలుత గీతాప్రెస్ కు చెందిన టెంట్లలో మంటలు చెలరేగాయని... ప్రాణనష్టం జరిగినట్లు సమాచారమేదీ లేదని మహా కుంభమేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. అగ్ని ప్రమాదానికి పూర్తి కారణాలు, నష్టం వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

# సైఫ్‌పై దాడి నిందితుడికి 5 రోజుల పోలీస్ కస్టడీ

ముంబై: సైఫ్ అలీఖాన్‌పై ముంబై నివాసంలో దాడికి పాల్పడిన నిందితుడికి ముంబై కోర్టు జనవరి 24వ తేదీ వరకూ పోలీస్ కస్టడీ విధించింది. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు నిందితుడిని బాంద్రాంలోని హాలిడే కోర్టు ముందు ముంబై పోలీసులు హాజరుపరిచారు. %ఈనెల 16వ తేదీ తెల్లవారుజామున దొంగతనం కోసం ముంబై బాంద్రా ఏరియాలోని సైఫ్ ఇంట్లోకి అడుగుపెట్టిన నిందితుడు ఆ క్రమంలోనే సైఫ్‌పై పదునైన బ్లేడుతో పలుమార్లు దాడికి పాల్పడ్డాడు. శరీరంపై ఏడు చోట్ల గాయాలైన సైఫ్ ఆ వెంటనే నగరంలోని లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడే ఆయనకు శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం లేదని వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం గాలించిన ముంబై పోలీసులు థానే జిల్లాలోని హీరానందని ఎస్టేట్ వద్ద అతన్ని ఆదివారం ఉదయం పట్టుకున్నారు. నిందితుడిని బంగ్లాదేశ్‌కు చెందిన మహమ్మది షరిఫుల్ ఇస్లాం షెహజాద్‌గా గుర్తించామన్నారు. అతను బిజాయ్ దాస్‌గా పేరు మార్చుకుని ఇండియాలోకి అడుగుపెట్టినట్టు తెలిపారు. చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ ఐదు నెలల నుంచి ముంబైలో ఉన్నట్టు చెప్పారు.

**పోలీసుల వాదనను తోసిపుచ్చిన నిందితుడి లాయర్**

కాగా, నిందితుడు బంగ్లాదేశ్ పౌరుడని పోలీసులు చెప్పడాన్ని బిజాయ్ దాస్ తరఫు న్యాయవాది తోసిపుచ్చారు. తన



క్లయింట్ ఆరు నెలల క్రితం ఇక్కడక వచ్చినట్టు పోలీసులు చెప్పిన కథనంలో నిజం లేదని. ఏడేళ్లుగా అతని థానేలో తన కుటుంబ సభ్యులతో ఉంటున్నాడని చెప్పారు. ఇది పూర్తిగా 43ఎ ఉల్లంఘన కిందకు వస్తుందని, సరైన ఇన్వెస్టిగేషన్ జరగలేదని తెలిపారు. తన క్లయింట్‌కు 5 రోజుల పోలీస్ కస్టడీ విధించినట్టు చెప్పారు. ఇదే సమయంలో నిందితుడికి సంబంధించిన నివేదిక 5 రోజుల్లో సమర్పించాలని పోలీసులను కోర్టు ఆదేశించిందని తెలిపారు

## ప్రభుత్వ స్కూల్‌లో టీచర్స్ రొమాన్స్..

**జైపూర్:** ఇద్దరు టీచర్లు ప్రభుత్వ స్కూల్‌లో రొమాన్స్‌లో తేలియాడారు. వారిద్దరూ ముద్దులు పెట్టుకుని, కౌగిలించుకుని అసభ్యకరంగా ప్రవర్తించారు. వారి చర్యలకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేశారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అజోలియా ఖేడా గ్రామంలోని సలేరాలో ఉన్న ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. సోషల్ సైన్స్ టీచర్ అరవింద్‌నాథ్ వ్యాస్, ఒక మహిళా ఉపాధ్యాయురాలితో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాడు. దీంతో ఆ ప్రభుత్వ స్కూల్లో వారిద్దరూ పలుమార్లు సరస శృంగారాల్లో మునిగిపోయారు. కాగా, గత ఏడాది డిసెంబర్‌లో ఆ ఇద్దరు టీచర్లు కౌగిలించుకుని, ముద్దులు పెట్టుకుని అసభ్యకర చర్యలకు పాల్పడ్డారు. ఈ వీడియో క్లిప్ తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ ఉపాధ్యాయుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు స్పందించారు. ప్రభుత్వ స్కూల్‌లో రొమాన్స్‌లో తేలియాడిన ఆ ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారు.

## స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి..
## నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం


రాంచీ: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళు దాటిన తర్వాత జార?ండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ



డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ–లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ–హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార?ండ్ రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత ఏడాది ఆగస్ట్‌లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## శుభలేఖలు పంచుతూ.. మృతు ఒడిలోకి..

మరికొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కనున్నాడు. ఆ క్రమంలో తన వివాహ వేడుకకు బంధుమిత్రులను ఆహ్వానించాలని నిర్ణయించాడు. అందులోభాగంగా శుభలేఖలు ఇచ్చి.. వారిని స్వయంగా ఆహ్వానించేందుకు బయలుదేరాడు. అలా వెళ్లిన అతడిని మృత్యువు.. అగ్నిప్రమాదం రూపంలో



కబళించింది. ఈ దారుణ సంఘటన దేశ రాజధాని న్యూఢిల్లీలో చోటు చేసుకొంది. ఇంతకీ ఏం జరిగిందంటే..? గ్రేటర్ నోయిడాలోని నవాడాకు చెందిన అనిల్‌కు ఇటీవల వివాహం నిశ్చయమైంది. ఫిబ్రవరి 14వ తేదీ అతడి వివాహం. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం.. అంటే జనవరి 18వ తేదీ అతడు ఆహ్వాన పత్రికలు తీసుకొని బంధుమిత్రులను ఆహ్వానించేందుకు బయలుదేరాడు. ఆ క్రమంలో ఘాజీపూర్ బాబా బోకే హాల్ సమీపంలో అతడు ప్రయాణిస్తున్న కారు అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకొన్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో దాదాపుగా అగ్నికి ఆహుతి అయిన అతడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం.. ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరోవైపు.. ఆహ్వాన పత్రాలు తీసుకు వెళ్లిన అనిల్‌కు.. కుటుంబ సభ్యులు.. అతడి సెల్‌కు పలుమార్లు ఫోన్ చేశారు. కానీ అతడి నుంచి స్పందన లేదు. దీంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతోన్నారు. అయితే రాత్రి 11.30 గంటలకు పోలీసులు అనిల్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి.. జరిగిన విషయాన్ని వివరించారు. దీంతో వారంతా కన్నీరుమున్నీరవుతూ.. ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఇక ఈ ఘటనపై అనిల్ బావ మరదిన యోగేష్ స్పందించారు. తన సోదరితో అనిల్‌కు వివాహం నిశ్చియమైందన్నారు. ఫిబ్రవరి 14వ తేదీన వారి వివాహాన్ని పెద్దలు నిశ్చయించారని తెలిపారు. అయితే ఈ కారులో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనేది తను ఇప్పటికి అంతుబట్టని విషయంగా ఉందన్నారు. ఇక మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు వివరించారు. ఇంకోవైపు గత నెలలో ఢిల్లీలోని లజ్‌పత్ నగర్‌లో ఓ కారుకు మంటలంటుకొన్నాయి. కారు పార్కింగ్‌పై ఇరుగు పొరుగు వారి మధ్య వివాదం రేగింది. ఆ క్రమంలో వారి మధ్య తరచూ వాగ్వాదం చోటు చేసుకొనేది. దీంతో ఓ వ్యక్తి పొరుగువారి కారుకు నిప్పు పెట్టాడు. ఈ ఘటనపై కారు యజమాని పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాంతో పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అందులోభాగంగా.. కారుకు నిప్పు పెట్టిన పొరుగువారిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే అనిల్ కారు అగ్ని ప్రమాదం ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా



మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని.. అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి.. పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అలాగే, అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపై వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

## భారత్‌లో డొనాల్డ్ ట్రంప్ పర్యటన?


డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా మరికొన్ని గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ట్రంప్ భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాను



అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ అనంతరం చైనాలో పర్యటించను న్నారని తెలుస్తోంది. భారత్?లో పర్యటించే అంశంపై ట్రంప్ సలహాదారులతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో త్వరలో వైట్ హౌస్‌లో జరగనున్న దేశాధినేతల సమావేశానికి భారత ప్రధాని మోదీని ట్రంప్ ఆహ్వానించనున్నారు. ఈ సమావేశం తర్వాత ట్రంప్ భారత పర్యటన ఉండనుందని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## 'భారత రాజ్యంతో పోరాటం'..
## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేసు నమోదు


**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన



కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెందిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు. రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో
## 719 మంది అభ్యర్థులు..
### కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ గడువు తర్వాత 981



నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. స్క్రూటినీ తర్వాత 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ సీఎంల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు. మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# క్యాబినెట్‌లో ముగ్గురికి ఉద్వాసన?

-మొదటిపేజీ తరువాయి

అయితే రేపు, మాపు అంటూ వాయిదా వేసుకుంటూనే వచ్చాయి. ఇక ఏడాది పాలనపై సీఎం రేవంత్‌రెడ్డిఇటీవల సర్వే చేయించారు. ఈ సర్వేలో 10 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులపై వ్యతిరేకత వ్యక్తమైనట్లు గుర్తించారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ఢిల్లీ వెళ్లిన సీఎం ఈ నివేదికను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికేందుకు అధిష్టానం రేంత్‌రెడ్డికి అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఏడాది పాలనలో రేవంత్ సర్కార్‌పై ఎక్కువగా విమర్శలు, వివాదాలు రావడానికి ఆ ముగ్గురు మంత్రులే కారణమని తెలుస్తోంది. ఆ ముగ్గురి పనితీరు కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నట్లు సీఎం రేంవంత్‌రెడ్డి కూడా అసంతృప్తితో ఉన్నారు. అందుకే త్వరలో చేపట్టబోయే కేబినెట్ విస్తరణలో ముగ్గురిని తప్పించేందుకు అనుమతి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరినట్లు తెలిసింది.ఇక కేబినెట్ నుంచి తప్పించాలనుకుంటున్న ముగ్గురు మంత్రులకు ఇప్పటి వరకు తమ శాఖలపై పట్టు సాధించలేదని తెలుస్తోంది. ఇతర విషయాల్లో జోక్యం చేసుకుంటూ అనసవర వివాదాలకు కారణం అవుతున్నారట. అధిష్టానం గ్రీన్ సిగ్నల్ రావడంతో వారిని తప్పించడం ఖాయమైందని తెలుస్తోంది. వేటు పడే మంత్రుల్లో కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్‌రావు ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురిని తొలగించడం వలన పార్టీకి ఏమైనా ఇబ్బందులు వస్తాయా.. కేడర్ ఏమైనా వ్యతిరేకించే అవకాశం ఉందా అనే విషయాలపై ఇప్పటికే సీఎం రేవంత్ సర్వే నిర్వహించినట్లు తెలిసింది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నవారిని తొలగించడమే మంచిది అన్న అభిప్రాయం కేడర్‌లోనూ వ్యక్తమైనట్లు సమాచారం.కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పద మంత్రిగా కొండా సురేఖపేరు తెచ్చుకున్నారు. మొదటి నుంచి ఆమె వ్యవహారశైలి దురుసుగానే ఉంది. ఇక విపక్ష నేతలపై ఆమె చేస్తున్న విమర్శలు, సినీ నటుడు నాగార్జున కుటుంబంపై చేసిన విమర్శలు, కేటీఆర్‌పై చేసిన విమర్శలు తీవ్ర దుమారం రేపాయి. ప్రజల్లో కూడా ఆమెపై తీవ్ర తృతిరేకత ఉందని తెలిసింది. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కూడా కొండా సురేఖ అతిజోక్యం కారణంగా ఎమ్మెల్యేలు, నాయకులు ఇబ్బంది పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. వరంగల్ జిల్లాలో పార్టీలో వర్గపోరు మొదలైంది. మెదక్ జిల్లా ఇన్‌చార్జిగా కూడా వివాదాలకు కారణమవుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు పెద్దగా కృషి చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమెను తప్పించాలన్న నిర్ణయానికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారట.ఇక అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరిన మరో సీనియర్ నేత జూపల్లి కృష్ణారావు సీనియర్ ఎమ్మెల్యే హోదాలో ఆయనకు మంత్రిపదవి దక్కింది. కానీ, ఆయన ఆశించిన మేరకు పని చేయడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఏడాదిగా తన శాఖపై పట్టు సాధించలేకపోయార్న విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో కూడా జూపల్లి సమన్వయం చేసుకోలేకపోతున్నారట. ఆయన వైఖరిపై జిల్లా నాయకులు అసంతృప్తితో ఉన్నారని సమాచారం. ఇటీవల యూబీ గ్రూప్ తెలంగాణ నుంచి కింగ్ ఫిషర్ బీర్లను ఉపసంహరించుకున్న వ్యవహారాన్ని సరిగా డీల్ చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారట.ఇక ఖమ్మం జిల్లా నుంచి సీనియర్ నేత హోదాలో మంత్రి పదవి దక్కించుకున్న మరో నేత తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయనకు గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం చాలా ఉంది. కానీ, ప్రస్తుతం తన శాఖపై పట్టు సాధించలేదన్న విమర్శలు ఉన్నాయి. తరచూ వివాదాలకు కారణమవుతున్నారు. జిల్లాలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి పనిచేయడం లేదు. ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుకు మంత్రి పదవులు దక్కాయి. ఒకే జిల్లా నుంచి ముగ్గురికి పదవులు రావడం కూడా ఆయనను తప్పించడానికి కారణంగా తెలుస్తోంది.

# ఆకర్షిస్తున్న పెట్టుబడి దారులు

-మొదటిపేజీ తరువాయి



ల్యాండ్ నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. హైదరాబాద్ సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక మైలురాయిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు వ్యాపార పార్కులను కాపిటాల్యాండ్ నిర్వహిస్తోంది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ హైదరాబాద్, సైబర్ పెర్ల్ ఏర్పాటు చేసిన క్యాపిటల్ ల్యాండ్ హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ టెక్ పార్క్ రెండవ దశ పనులు ఈ ఏడాది ప్రారంభమై 2028నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మంచి ఫలితాలు రాబడుతోంది. మూడు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి బృందం సింగపూర్ పారిశ్రామికవేత్తలతో సమావేశాలు, ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. క్యాపిటల్ ల్యాండ్ ప్రధాన కార్యాలయం సింగపూర్‌లో ఉంది. ప్రపంచంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల్లో ఇది కూడా ఒకటి. వివిధ వ్యాపారాలు సైతం చేస్తోంది. రిటైల్ ఆఫీస్, లాజిస్టిక్స్, డేటా సెంటర్ల ద్వారా కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఈ కంపెనీలో హైదరాబాద్‌లో మూడు రకాల వ్యాపారాలు చేస్తోంది.


కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ తొలిరోజు పర్యటనలోనే కీలక ఒప్పందం జరిగింది. సింగపూర్ ఐటీఈ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో ఎంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీ ఉపయోగించుకోనుంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది.

సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరపున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

## మరో భారీ సైబర్ మోసం..

# కోట్లు కాజేసిన ముఠా



**జనగామ :** పేరు ఏదైనప్పటికీ ఆన్‌లైన్ చైన్ దందాలన్నీ ఒకేలా పనిచేస్తున్నాయి. మొదట్లో ఆకాశానికెత్తే లాభాలు చూపుతాయి. మెల్లగా చైన్ లింక్ దందాలో ఇరికిస్తాయి. 'ఇక నువ్వు కూడా ఓ అయిదుగురికి చేరిస్తేనే నీకు లాభాలు వస్తాయి'. అనే పరిస్థితికి తీసుకువస్తాయి. అధిక లాభాలు వస్తాయన్న అత్యాశతో రూ. లక్షల్లో పెట్టిన పెట్టుబడితో పాటు ఎంతో కొంత లాభాలను పొందాలని ఆ దందాల్లో చాలామంది కూరుకు పోతున్నారు. తాజాగా జనగామ జిల్లాలో బయటపడిన భారీ సైబర్ మోసంతో ఇలా ఇరుక్కుపోయిన వాళ్లే ఎక్కువగా ఉన్నారు. ఇందులోనూ అధికశాతం మధ్య తరగతి కుటుంబాలవారే. గతంలోనూ చాలా ఆన్‌లైన్ దందాలు ఎన్నో కుటుంబాలను రోడ్డుపాలు చేశాయి. తాజాగా భారీ ఆన్‌లైన్ మోసం జనగామ జిల్లాలో బయటపడింది. కోస్తొ వెల్ గ్రోన్ యాప్‌లో పెట్టుబడి పెడితే రెట్టింపు అవుతాయని నిర్వాహకులు నమ్మించారు. ఏజెంట్ల మాటలు నమ్మి భారీగా పెట్టుబడులు పెట్టాక విత్ డ్రా ఆప్షన్‌ను నిర్వాహకులు తొలగించారు. మోసపోయామని గమనించి పోలీసులను పలువురు బాధితులు ఆశ్రయించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ కేంద్రంగా యాప్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రూ. 20కోట్ల మేర మోసం జరిగినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. ఇలా జనగామ జిల్లాలో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. భారీ ఆన్‌లైన్ పేరుతో సుమారు రూ. 20 కోట్లను మేర కేటుగాళ్లు వసూలు చేశాడు. పలు యాప్స్‌లో ట్రేడింగ్ చేస్తూ భారీగా సంపాదించుకోవచ్చని కేటుగాళ్లు ఆశ చూపించారు. భాదితులు మోసపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

**అప్పులు చేసి పెట్టుబడులు..**

జనగామ జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల గల పలు గ్రామాలు, మండలాల్లో కొన్ని నెలలుగా ఈ దందా జోరుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. రూ. కోట్లలో లావాదేవీలు జరుగుతున్నట్లు సంబందిత వర్గాలు అంటున్నాయి. పదుల సంఖ్యలో మార్కెట్‌లో చలామణి అవుతున్న పలు యాప్‌లలో పెట్టుబడులు పెట్టి వందల సంఖ్యలో బాధితులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఏ నలుగురు కలిసినా జరుగుతున్న చర్చ ఒక్కటే...ఆన్‌లైన్ వ్యాపారంలో 'నేను ఇంత పెట్టాను..నువ్వు ఎంత పెట్టావు' అని. ఇలా ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టిన వారు ఎదుటి వారిని ప్రభావితం చేసేందుకు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారు. క్రిప్టో కరెన్సీకి చెందిన పదుల సంఖ్యలో గల యాప్ బ్లాక్ చైన్ దందాలు మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ మోసపూరిత దందాలో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు గడించవచ్చనే కేటుగాళ్ల మాటలతో నిత్యం ఎంతో మంది సామాన్యులు ఈ దందాల వైపు ఆకర్షితులవుతున్నారు. అప్పులు చేసి దందాలో పెట్టుబడులు పెట్టి మోసానికి గురవుతున్నారు.

**వెలుగులోకి భారీ మోసం....**

జనగామ జిల్లాలో ఈ భారీ మోసం బయటకు వచ్చిన తర్వాత ఆన్‌లైన్ కథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ దందాలో ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలు, వ్యాపారులు, యువత, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రియల్ వ్యాపారులు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి కుటుంబాలు ఈ దందాలో తమ శక్తికి మించి పెట్టుబడులు పెట్టాయి.

**వారిపైనే పూర్తిగా ఫోకస్**

పలువురు వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, అధికారులే నేరుగా ఈ దందాలో ఉండటమే జిల్లాలో వేగంగా విస్తరించడానికి కారణంగా తెలుస్తోంది. గతంలో చాలా ఆన్‌లైన్ దందాలు నిర్వాహకులు చేసినట్లే.. ఇందులోనూ సమాజంలో కొంత పేరుండి, వాళ్లు చెబితే పదిమంది వింటారు. అనే వారినే ఎంచుకుంటున్నారు. ప్రధానంగా గ్రామాల్లో పలువురు ఉద్యోగులు, నేతలు, పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగులు, అధికారులు, వైద్యులు ఇలా...కొన్ని ప్రభావిత వర్గాలను ఎంచుకుని వారిపైనే పూర్తిగా ఫోకస్ పెట్టి మరీ చేర్చుకుంటున్నారు. వారు కూడా అత్యాశకు గురై ఈ దందాలోకి రావడంతో వీరిని నమ్మి మిగిలిన వారంతా చేరుతూ మోసపోతున్నారు.

## నిరంతరంగా రేషన్ కార్డులు పంపిణీ




-మొదటిపేజీ తరువాయి

ఆ ప్రక్రియలో భాగంలో.. పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు పొందినవారి జాబితాలు పొందుపరుస్తున్నారు. అయితే.. ఈ లిస్టుల్లో పేర్లు లేకపోవటంతో.. చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు ఎదురుచూసినా తమకు కొత్త రేషన్ కార్డులు రావేమో అని.. హైరానా పడుతున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం స్పష్టత ఇచ్చారు. పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. పాత రేషన్ కార్డులు అలాగే ఉంటాయని క్లియర్ కట్‌గా చెప్పేశారు. దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తామని కూడా వివరణ ఇచ్చారు. ఇటవల చేసిన క్యాస్ట్ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగానే రేషన్ కార్డుల ప్రక్రియ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అయితే.. ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. మంత్రి ప్రకటనతో.. ప్రస్తుతం జాబితాల్లో పేర్లు లేనివారికి ఊరట లభించింది. కాగా రేషన్ కార్డు అర్హత ఉండి కూడా రాకుంటే.. సంబంధిత అధికారికి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు.

## కాంగ్రెస్ పార్టీకి అది వెన్నతో పెట్టిన విద్య.. కేటీఆర్ సెటైర్లు




కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే సజీవసాక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని తెలిపారు. నిన్నటిదాకా సత్యసంధుడు, వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్‌లో ఉన్నపళంగా నేడు అవినీతిపరుడిగా, చెత్తనాయకుడిగా కనిపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలు అమలు కోసం ఏడాది కాలంగా తెలంగాణలోని విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు ఏడాదికాలంగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ అవే తరహాలో హామీలను ప్రజలకు ఇస్తుందని మండిపడ్డారు. ఢిల్లీ ఓటర్లను మోసం చేయడానికి ముందు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు.

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర

-మొదటిపేజీ తరువాయి



విక్రమార్క మాట్లాడుతూ.."తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీధ్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని" చెప్పారు.

# సంపాదకీయం

## డీ టెన్షన్ విధానంపై చర్చ

మానవ వనరుల నిర్మాణానికి విద్య అత్యంత కీలకమైనది. అందరికీ నాణ్యమైన విద్య అందించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో విద్యాహక్కు చట్టం 2009ను తీసుకురావడం జరిగింది. దేశంలోని 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇప్పటికే డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం నో డిటెన్షన్ విధానం కొనసాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం 1–8వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంటుంది. దీని ప్రకారం పరీక్షల్లో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా పై తరగతులకు ప్రమోట్ చేస్తారు. నో డిటెన్షన్ విధానం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరిగింది. డ్రాపౌట్ రేటు తగ్గి, ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చే విద్యార్థినుల సంఖ్య పెరిగింది. పిల్లల్లో పరీక్షల పట్ల భయం పోయింది. కానీ, విద్యార్థులు వివిధ తరగతులకు తగ్గట్టుగా సామర్థ్యం సాధించడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్), అసెర్ నివేదికలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాదు, విద్యార్థుల్లో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన.నూతన విధానం ప్రకారం 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో కచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించనివారికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. కానీ, 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినిని బడిలో నుంచి తొలగించకూడదని గెజిట్‌లో కేంద్రప్రభుత్వం పేర్కొన్నది. అయితే, డిటెన్షన్ విధానం తిరోగమన చర్య అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ప్రాథమిక విద్యకూ దూరమయ్యే అవకాశం ఉన్నదని వారు విమర్శిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశముంది. ఫెయిలైన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. మళ్లీ అదే తరగతి చదవాల్సిరావడం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. తద్వారా బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉన్నది. ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం జరుగుతున్నది. విద్యను సార్వత్రికం చేయడంలో ఈ చట్టం విజయవంతమైందని చెప్పవచ్చు. నేడు మెజారిటీ విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చినప్పటికీ నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఈ విషయాన్ని అసర్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యా నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవంగా మొదట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 16 ప్రకారం నో– డిటెన్షన్ విధానం ఉండేది.ఈ సెక్షన్ రెండు కీలకమైన నిబంధనలను నిర్దేశిస్తుంది. మొదటిది, ప్రాథమిక విద్యను పొందుతున్న ఏ పిల్లవాడినీ పాఠశాలనుంచి బహిష్కరించకూడదు. రెండవది, ఏ తరగతిలోనూ పిల్లలను నిలుపుదల చేయకూడదు. అనగా 8వ తరగతి వరకు విద్యార్థులను నిర్బంధించకుండా పైతరగతులకు అనుమతించాలి. పిల్లలు ప్రతి తరగతిలో ఫెయిల్ అవుతానేమో అనే భయంలేకుండా కనీస అభ్యసనస్థాయి పొందేలా చేయడం, తద్వారా డ్రాపౌట్ రేటును తగ్గించడం సెక్షన్ 16 ప్రధాన ఉద్దేశం. సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం, డ్రాపౌట్లను తగ్గించడం కోసం నో –డిటెన్షన్ విధానం ఒక సదుద్దేశంతో తీసుకురావడం జరిగింది. అయితే, దీని అమలు తీరు పలు విమర్శలను ఎదుర్కొంది. ఈ విధానం పిల్లల–స్నేహపూర్వక విద్యా వ్యవస్థను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ విద్య నాణ్యత, జవాబుదారీతనంపై ప్రభావం చూపింది. ప్రాథమిక విద్యపై ఇటీవల కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసింది. ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పాసైనా, ఫెయిలైనా హాజరు శాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పైతరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం విద్యార్థి ఫెయిలైతే మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్ళీ పరీక్షపెడతారు.ఒకవేళ అందులోనూ ఫెయిలైతే వారు 5, 8 తరగతులను మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఫెయిలైన విద్యార్థుల జాబితాను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది.మరోవైపు కేంద్రం నిర్ణయించినట్లు 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే ప్రభుత్వ విద్యా సంస్థల్లో డ్రాపౌట్లు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందున ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని దాదాపు 3 వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది.ఇప్పటికే ఢిల్లీ సహా 16 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. డిటెన్షన్ విధానం తెలంగాణలో అమలుపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో ఇటీవల విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం విద్యా కమిషన్ నియమించినది. ఇది విద్యా వ్యవస్థలో నాణ్యత, మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేస్తోంది. ప్రస్తుతం 9వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమలవుతోంది.పరీక్షల్లో పాసైనా.. కాకున్నా పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్రం నూతన విద్యా విధానం 2020 తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు నూతన విద్యావిధానం అమలు దిశగా ముందుకుపోతున్నాయి. ఈ విధానంలో కూడా లోపాలు ఉన్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో కీలక మార్పులు చేయాల్సిన అవసరమైతే ఉంది. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం, నో డిటెన్షన్ విధానంపై విద్యాహక్కు చట్టంలో చేసిన సవరణలు సమీక్షించాలి. ప్రాథమిక స్థాయిలో నో డిటెన్షన్ విధానం రద్దువలన విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. కావున, దీనిపై పునఃసమీక్షించి 8వ తరగతి నుంచి అమలుచేస్తే బాగుంటుంది

# రూపాయి పతనం ఆగేదెక్కడ?



రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించడం ఆర్థిక వ్యవస్థపై విస్తృతమైన ప్రభావాన్ని చూపుతున్నది. 2025, జనవరి 13న రూపాయి విలువ 86.62గా నమోదు కావడం రెండేండ్ల అత్యల్ప స్థాయిని సూచిస్తున్నది. ఈ పరిస్థితి రూపాయి బలహీనతను, అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పులను ప్రతిబింబిస్తున్నది. అమెరికా ఆర్థిక వ్యూహాలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు ప్రభావంతో డాలర్ బలపడింది. డాలర్ ఇండెక్స్ 110 స్థాయిని దాటింది. అమెరికా ఎన్నికల అనంతరం డాలర్ డిమాండ్ పెరగడం రూపాయి పతనానికి కారణమైంది. ముడి చమురు ధరల పెరుగుదల మరో కారణంగా చూడవచ్చు. బ్రెంట్ క్రూడాయిల్ ధర 80 డాలర్లకు చేరడం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నది. ఫలితంగా భారత్ వంటి చమురు దిగుమతిదారులపై అధిక భారం పడుతున్నది. భారత మార్కెట్లలో నెగెటివ్ సెంటిమెంట్ పెరగడంతో విదేశీ పెట్టుబడులు తగ్గడం కూడా రూపాయి పతనానికి మరో కారణం అనుకోవచ్చు. రూపాయి పతనంతో సామాన్య ప్రజలపై భారం పడుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నది. దిగుమతులతో సంబంధమున్న వస్తువుల ధరలు అధికమవుతాయి. విదేశీ విద్య భారంగా మారుతుంది. ఎగుమతులపై రూపాయి పతనం ప్రభావం చూపుతుంది. ఎగుమతులకు కొంతకాలం మద్దతు అందించినా, దీర్ఘకాలంలో దిగుమతుల వ్యయాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవడం అవసరం. రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతాయి. పరిశ్రమలపై ప్రభావం చూపుతుంది. చమురు ఆధారిత పరిశ్రమలు, దిగుమతి వ్యాపార సంస్థలు నష్టాల బారినపడే అవకాశం ఉంటుంది. రూపాయి విలువ స్థిరీకరణ కోసం ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాలి. వడ్డీ రేట్లను సర్దుబాటు చేయడం ద్వారా ద్రవ్యోల్బణ నియంత్రణ చేపట్టాలి. భారతీయ ఉత్పత్తుల పోటీదనాన్ని పెంచేందుకు విధానాలు అమలు చేయడం, కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించడం, ఎగుమతులకు ప్రోత్సాహం అందించడం వంటి చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తాయి. అవసరమైన వస్తువుల స్థానిక ఉత్పత్తిని పెంచడం, దిగుమతులను తగ్గించడం, స్వదేశీ చమురు, గ్యాస్ వనరుల శోధన, వాడకం పెంపు వంటి చర్యలు చేపట్టడం వలన రూపాయి పతనాన్ని నిలువరించవచ్చు . మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో స్వదేశీ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పతనాన్ని అడ్డుకోవచ్చు. రూపాయి పతనం భారత ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ, సమర్థమైన వ్యూహాలను అమలు చేయడం ద్వారా దీన్ని అదుపులోకి తేవడం సాధ్యమే. సత్వర చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపాయి విలువను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. భారత ప్రభుత్వం, ఆర్బీఐ కలసి సమన్వయంతో చర్యలు తీసుకుంటే, రూపాయి పతనాన్ని ఆపొచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చు.

# భారతీయులమన్న భావనే భవితకు భరోసా



కలసి ఉంటే కలదు సుఖం, ఐకమత్యమే మహా బలం వంటివి ప్రాచుర్యం పొందిన నినాదాలు. "చెట్టా పట్టాల్ కట్టుకుని దేశస్థులంతా నడవవలెనోయ్" అన్నాడు గురజాడ. 'ఆవాజ్ దో%-% హమ్ ఏక్ హై' అనే నినాదం శ్రామికులు ఇస్తూ ఉంటారు. దీనర్థం మేమంతా ఒక్కటే అని గట్టిగా నినదించడం. ఇటువంటివన్నీ దేశ ప్రజలలో ఐక్యతభావాన్ని పెంపొందించి, దేశాన్ని ముందుకు నడిపించే నినాదాలు. ఇటువంటి ఐక్యతే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించింది.

ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఒక నినాదం ఇచ్చారు. అదేమిటంటే 'ఏక్ హైతో సేఫ్ హై'. దీనర్థం%-% ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటామని. ఇది కూడా పైకి మంచి నినాదంలానే కనపడుతుంది. కానీ దేశ ప్రజలను విడగొట్టడమే ఈ నినాదం లక్ష్యం. హిందువులందరూ ఒకటిగా ఉండాలి అనే రెచ్చగొట్టే నినాదమిది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరో అడుగు ముందుకు వేసి 'బటేంగే తో కటేంగే' (విడిపోతే నాశనం అవుతాం) అన్నారు. హిందువుల్లో భయాలను కల్పించడం ఈ నినాదం ఉద్దేశం. నిజంగా వీరికి హిందువులందరినీ ఏకం చేసే ఉద్దేశం ఉంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు దేశంలో కుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి. అలాగే పురుషులతో సమానమైన హక్కులు ఆచరణలో మహిళలకు ఉండాలి. ఈ రెండూ లేకుండా ఏకం చేయడం అసాధ్యం. మనదేశంలో నేడున్న కుల వ్యవస్థకు పునాది వర్ణ వ్యవస్థ. శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధిస్తున్న పురోగతి గానీ, ఆర్థికాభివృద్ధి వంటివి గానీ ఈ కుల వ్యవస్థను నిర్మూలించలేకపోయాయి. మన దేశాన్ని పాలించిన స్థానిక పాలకులు, తరువాత వచ్చిన మొగలులు, యూరోపియన్ పాలకులు దేశంలో అనేక మార్పులు ప్రవేశపెట్టినా ఎవరూ కూడా ఈ కుల వ్యవస్థను తాకలేకపోయారు. ప్రజలను పుట్టుకతోనే వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా విభజించే ఈ కుల వ్యవస్థ భారతదేశ సనాతన ధర్మంలో భాగం. ఎన్నికలలో గెలుపునకు బ్రహ్మాస్త్రంలా సోషల్ ఇంజనీరింగ్ అనే నేటి రాజకీయ నేతల ప్రోద్బలంతో మరింత బలోపేతమయ్యే దిశలో సాగుతోంది. తాజాగా అసోం ముఖ్యమంత్రి మూడు అగ్రవర్ణాల సేవకే శూద్రులు అని బహిరంగంగానే కుండబద్దలు కొట్టారు. ఇటీవల వీరు 'కులం ఇంట్లోనే%-% బయటకొస్తే హిందువులం' అనే కొత్త నినాదం ఇచ్చారు. ఇది కులవ్యవస్థను మతం ముసుగులో కప్పిపుచ్చడానికే. వాస్తవంగా 'ఇంట్లోనే మతం%-% బయటకొస్తే మనమంతా భారతీయులం' అనే భావనే దేశానికి రక్షగా నిలుస్తుంది. దీనితో పాటే మన దేశంలో మరొక అతిపెద్ద సామాజిక రుగ్మత మహిళల పట్ల వివక్షత. 'ప్రపంచ ఆర్థిక నివేదిక 2024' ప్రకారం లింగ వివక్షత సూచీలో 144 దేశాలకు గాను మన దేశ స్థానం 127. మన పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్ వంటివి లింగ సమానత్వంలో మన కంటే మెరుగ్గా ఉన్నాయి. 'జార్జిటౌన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఉమెన్' సంస్థ నివేదిక ప్రకారం శాంతి, సంరక్షణ వంటి అంశాలలో మన దేశం 128వ స్థానంలో నిలిచింది. మహిళలపై లైంగిక హింస, వేధింపులు, అక్రమ రవాణా వంటి అంశాలలో ఆసియా ఖండంలో ప్రమాదకర దేశం ఇండియా అని ఆ నివేదిక పేర్కొంది. పురిట్లోనే ఆడ శిశువులను చంపేసిన చరిత్రా మనకుంది. వరకట్న దురాచారం నేటికీ కొనసాగుతూనే ఉంది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పట్ల సమానత్వం సాధించకుండా 'ఏక్ హైతో సేఫ్ హై' అనే నినాదం ఎలా సాధ్యమవుతుంది? నేడు మహిళల మీద అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ అత్యాచారాలకు పాల్పడుతున్నది అత్యధికంగా ఆ మహిళలకు సన్నిహితంగా ఉన్నవారే. అంటే మోదీ చెప్పిన ఏక్ హై అనేది వీరికి పూర్తిగా వర్తిస్తుంది. అయితే మహిళకు మాత్రం మోదీ చెప్పిన సేఫ్ అంటే రక్షణ మాత్రం లేకుండా పోయింది. ఆశ్చర్యకరంగా ఈ నినాదాలిచ్చిన వారే ఇటువంటి రాబందుల కొమ్ము కాస్తున్నారు. అందువల్ల మహిళా సమానత్వం, మనుధర్మ వాదుల ద్వారా సాధ్యం కాదు. అసలు సనాతనమంటేనే సమానత్వానికి వ్యతిరేకం. "మహిళలకు పురుషులపై అధిపత్యం ఉండనక్కర లేదు%-% వారిపై వారికి ఉంటే చాలు" అన్నారు మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్ అనే 18వ శతాబ్దపు ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త. నేడు మన దేశంలో సరిగ్గా అదే కరువైంది. మనుధర్మానికి పునాది అయిన ప్రజలను చీల్చి ఉంచే కుల వ్యవస్థను, మహిళల పట్ల వివక్షతను పెంచి పోషిస్తూ... మరోపక్క ఏకం కండి అనే నినాదం ఇవ్వడం... విద్వేషపూరిత, రాజకీయ ప్రయోజనాలతో కూడుకున్నదే. మతం పేరున ప్రజలను మభ్యపెట్టి నిరుద్యోగం, పేదరికం, అసమానతలు, ధరల పెరుగుదల, మహిళలపై అత్యాచారాలు, విద్వేష దాడులు, తెగల మధ్య చిచ్చులు వంటి సమస్యల నుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికే ఈ నినాదం. "ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు" అన్నది లెనిన్ చెప్పిన అక్షర సత్యం. మోదీ చెప్పిన కోణం నుంచి కాకుండా మరో కోణం నుంచి చూస్తే ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సకల సమస్యల పరిష్కారానికి అదే నినాదం ఉపయోగపడుతుంది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యమైతేనే నేటి దేశ సమస్యలను పరిష్కారం చేసుకోగలం. రైతులందరూ ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర సాధించుకోవచ్చు. కార్మికులందరూ ఐక్యంగా పోరాడితేనే హక్కులు నిలుపుకోవడం, దేశ సంపదను, ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకోవచ్చు. దేశ ప్రజలందరూ ఐక్యంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తేనే ఉపాధి లేమి, ఆర్థిక అసమానతలు, దారిద్ర్యం వంటి సమస్యల పరిష్కారం సాధ్యమవుతుంది. కుల మతాలకతీతంగా ప్రజలందరూ చైతన్యం ప్రదర్శిస్తేనే మహిళల పట్ల వివక్షత, అత్యాచారాలు నిలవరించగలం. గొప్ప సామాజిక చైతన్యం, సోదరభావం పెంపొందిస్తేనే కుల వ్యవస్థ నిర్మూలించడం సాధ్యం. వాస్తవంగా ఇటువంటి ఐక్యత మన స్వాతంత్ర్యోద్యమ వారసత్వం. ప్రజలందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరుతాయి. రాజ్యాంగ విలువలు పరిరక్షించబడతాయి. ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించకపోతే, ప్రభుత్వం నేడు ప్రజలపై వేస్తున్న భారాలను మరింత పెంచుతుంది. అందువల్ల ఇక్కడ కూడా యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన 'విడిపోతే నశిస్తాం' అనే నినాదం మరో కోణంలో వర్తిస్తుంది. పాలకుల ఆకర్షణీయ నినాదాల మాటున సృష్టిస్తున్న అడ్డంకులను ఛేదించి, మనమంతా భారతీయులమనే భావనతో ముందుకు సాగడమే మెరుగైన భారత్ నిర్మాణానికి నేడు అత్యవసరం.

# ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేదు.

### కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఓసిపి 5 యాజమాన్యం.

### ఓసిపి 5 యాజమాన్యం తీరు పై కండ్లెర్ర చేసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు.

**అగ్ని ధార న్యూస్,(రామగుండం) :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తీరు పై ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కండ్లెర్ర చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఓసిపి 5 లో ట్రేనింగ్ లేని ఆపరేటర్ లతో వాల్వోలను నడిపించి వాల్వో ప్రమాదానికి ఓసిపి 5 అధికారులు కారణమని వారు ఆరోపించారు అదేవిధంగా టెక్నిషియన్స్ లేకుండా మజ్దూర్ లతో పనులు చేయించుతున్నారని, వారు ప్రమాదాలకు గురయితె ఎవరు బాధ్యత వహిస్తారని వారు ఓసిపి 5 యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఓసిపి 5 లో అధికారుల నిర్వాకం వల్ల నిన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, ఓసిపి 5 యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇట్టి ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. ఓసిపి 5 యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారం లో గుర్తింపు సంఘం కు ప్రాధాన్యత ఇవ్వకుండా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రత పై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా ఇతర యూనియన్ లతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులౌతున్నారని వారు ఆరోపించారు.ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఓసిపి 5 యాజమాన్యం పై సింగరేణి ఉన్నాతాదికారులకు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ వన్ లో కార్మిక కుటుంబాలకు మురికి నీటిని సరఫరా చేస్తున్నారని , కార్మిక వర్గం కష్టపడి సంస్థ కు కోట్లాది రూపాయలు లాభాలు తీసుకవస్తె కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడం లో ఆర్జీ వన్ యాజమాన్యం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు, ఇంకా కొద్ది రోజుల్లో వేసవి కాలం వచ్చిందంటే ఇంకా ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కంపెనీ క్వార్టర్స్ ను రిపేర్ కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి సమయం తీసుకుంటూ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా యూనియన్ కు మెంబర్ షిప్ కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, ఇతర యూనియన్ లు చేసే మాటలు పట్టించుకోవద్దని వారు కోరారు. కార్మికుల హక్కుల కోసం, సంస్థ అభివృద్ధికి ఏఐటియుసి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే.శ్రీనివాస రావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్,ఆకునూరి శంకరయ్య, గొడిశెల నరేశ్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, కలవేణి రాజేశ్, ఏగోలపు శంకరయ్య, కొప్పుల లింగయ్య, నంది నరేశ్, సదా మల్లేష్, ఆకుల సురేష్, ఊరడి అంజయ్య, బి.కనకయ్య, జే.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలందరి సమానత్వం కోసమే భారత రాజ్యాంగం

### 75 సంవత్సరాలు గడుస్తున్న పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు కాలేదు

### మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ,

### దళిత వర్గాలకు రక్షణ భారత రాజ్యాంగం

### 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరిపులేందర్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** దేశ ప్రజలందరి సమానత్వం కోసమే నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని రామగుండం మాజీ శాసనసభ్యులు టిఎస్ఆర్టిసి మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు, భారత రాజ్యాంగం ఆమోదం పొంది75 సంవత్సరాలు పూర్తవుతున్న దేశ ప్రజలందరికీ పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఫలాలు అందలేదని రాజ్యాంగం అమలు కాలేదని ఆయన ఆవేదన చెందారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో,చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం,మాట్లాడారు, ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో శ్రమించారని వారి యొక్క కృషి ఫలితమే ఈరోజు భారతదేశంలో అన్ని వర్గాలకు హక్కులు కల్పించబడ్డాయి అన్నారు, దళిత అనగారిన వర్గాలు ఆర్థికంగా సమానత్వంగా ఎదిగేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు, రాజ్యాంగం అమలు కోసం కృషి చేయాలి అన్నారు, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ మాట్లాడారు దేశంలోని దళితులకు రక్షణగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉందన్నారు అన్ని రంగాల్లో ఎదిగేందుకు దళిత అనగారిన వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ల నేతృత్వంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధ్యప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరిని, కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులు, పులి మోహన్, గొర్రె రమేష్, సింగరేణి ఏజీఎం, మహేష్, మొలుగూరి వీరయ్య, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కొంకటి లక్ష్మణ్ మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, కందుకూరి రాజారత్నం, ఎం ఏ కరీం, శనిగరపు చంద్రశేఖర్ పలువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సలహాదారులు పులిమోహన్, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి, మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు,ప్రముఖ కార్మిక నాయకుడు మొలుగూరి వీరయ్య, మాజీ కార్పొరేటర్ ములుకుంట్ల కృష్ణస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోకన్వీనర్ గొర్రె నర్సింగరావు, జిల్లా కో కన్వీనర్లు గద్దల శశిభూషణ్,పోగుల రంగయ్య, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి దొమ్మటి శేఖర్,, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ, కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, ఇనుముల రాజమౌళి, రామగుండం మండల సీనియర్ నాయకులు, ఉప్పులేటి పవన్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు పెరిక రవి, డాక్టర్ కొంద్ర దాస్, కలువల మహేందర్ఆసర్ల సదానందం తదితరులు పాల్గొన్నారుమాజీ ఎమ్మెల్యే సోమవారం సత్యనారాయణకు, కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ కు, ఘన సన్మానంపూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ ను, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ ను శాలువతో నిర్వహణ కమిటీ సభ్యులు, ఘనంగా సన్మానించారు




# మందమర్రిలో షౌకత్ అలీ ఖాన్ సంస్కరణ సభ



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 19. :** మందమర్రిలోని కె.కె. విద్యా విహార్ విద్య సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయలు షౌకత్ అలీ ఖాన్,సంస్కరణ సభకు ముఖ్యఅతిథిగా.. పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే జి వివేక్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,మంచిర్యాల జిల్లా ట్రస్మా ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. అజీజ్ మాట్లాడుతూ...ఆయన సేవలను కొనియాడారు.ఆయన స్మారకార్థం గ్రంథాలయ భవన నిర్మాణనికి జిల్లా ట్రస్మా తరుపున 50,000 వేల రూపాయలు, మందమర్రి తవక్కల్ స్కూల్ తరఫున 25,000 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 19. :** మందమర్రి మున్సిపాలిటీలో చెన్నూరు శాసనసభ్యులు,గడ్డం వివేక్ వెంకటస్వామి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి,పెండింగ్ పనులు ఒక నెలలోపు పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు.అదే విధంగా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచవలసిందిగా,వి శ్యాంసుందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ కి సూచించినారు. నూతనంగా నియామకమైన 16 మంది వార్డ్ ఆఫీసర్లను,ఇతరు జూనియర్ అసిస్టెంట్లను,ఇద్దరు జూనియర్ అకౌంటెంట్ లకు,విధి నిర్వహణలో అత్యంత పారదర్శకంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో... మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సందీప్,రెవిన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్,సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



### కార్యకర్త కుటుంబానికి 30000 రూపాయల ఆర్థికసాయం.

### పదవ తరగతి వరకు చిన్నారుల చదువుకు ఆర్థిక సాయం.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం నియోజకవర్గం 40 వ డివిజన్, గాంధీనగర్ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సంతోష్, కుటుంబానికి భవిష్యత్తులో వారి పిల్లల చదువుకు అండగా ఉంటానని వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బి ఆర్ ఎస్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రకటించారు, అన్నట్టుగానే ఈ సంవత్సరం వాల్ల చదువు నిమిత్తం 30000/- రూపాయల ఆర్థిక సాయన్ని ఆదివారం వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 40 వ డివిజన్ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి చేతుల మీదుగా మృతుడు బండారి సంతోష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చల్లా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు భరోసానిస్తూ, వెంటనే స్పందిస్తూ, ఎంతటి సాయన్నైన చేయడానికి ముందుకు వస్తున్న ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు గానీ పేద ప్రజలకు కానీ రానున్న రోజుల్లో, ఏ కష్టం ఉన్న హరీష్ రెడ్డి ముందుంటారని ఆయన తెలిపారు, ఈ సందర్భంగా 40 డివిజన్ ప్రజలందరి తరఫున హరీష్ రెడ్డికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ 40 వ డివిజన్ ఇంచార్జ్ సిగిరి తిరుపతి తో పాటు, ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అదేవిధంగా కాలనీవాసులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న స్నేహితురాలికి ఆర్థిక సహాయం



### ఆర్థిక ఖర్చులకు 30 వేల రూపాయలు సహాయం

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నిజమైన స్నేహితులు అంటే తోటి స్నేహితులకు ఆపద వచ్చింది అంటే అరక్షణం కూడా ఆగకుండా వెంటనే స్పందించి సహాయం చేస్తారు. స్నేహానికి ఉన్న విలువ వెంటనే చాటుకుంటారు. ఆపదలో ఉన్న స్నేహితురాలికి తమ వంతు సహాయం చేసి మానవత్వం చాటుకుంటారు.. సేమ్ టు సేమ్ ఆపదలో ఉన్న తమ స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేసి నిజమైన స్నేహానికి అర్థం చెప్పారు శారదా విద్యానికేతన్ హై స్కూల్ గోదావరిఖనికి చెందిన పూర్వ విద్యార్థులు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం యైటింక్లైయిన్ కాలనీలో నివాసముంటున్న తమ స్నేహితురాలు హసీనా భర్త ఆలీ రెండు నెలల క్రితం బిల్డింగ్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుండి కింద పడి మృతి చెందారు. భర్త చనిపోయి ఇద్దరు పిల్లలను చదివించలేక , కుటుంబాన్ని సాకలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ స్నేహితురాలకు తమకు తోచినంత సహాయం చేద్దామని తోటి స్నేహితులు నిర్ణయించుకున్నారు. పూర్వ స్నేహితులందరిని సంప్రదించి జమ చేసిన నగదును ఆదివారం నాడు యైటింక్లైయిన్ కాలనీలో నివాసముంటున్న తమ స్నేహితురాలు హసీనా ఇంటికి వెళ్లి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో తమ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు టిపిసిసి లీగల్ సేల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి, ఆకుల శైలజ, మహమ్మద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ..!

### – పలు కుటుంబాలను పరామర్శిస్తున్న పుట్ట మధు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామం లో పలు బాధిత కుటుంబాలను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. తాటి చెట్టు మీద నుంచి పడ్డ గీతకార్మికుడు వడ్లకొండ నారాయణ మరియు ప్రమాదంలో గాయపడిన కూచన కనుకయ్య పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇటీవల మిడివెల్లి శంకర్, కోల కవిత, జూలేఖ బేగం, భూత గడ్డల మల్లయ్య లు మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు..

**కులగణన సర్వేతో ప్రతి ఒక్కరికి లబ్ధి..**
**రేషన్ కార్డుల విషయం లో ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు..**
**అర్హులైన వారి రేషన్ కార్డు తొలగించే ప్రసక్తే లేదు..**
**రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ..**



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్** : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పెద్దపల్లిఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు, తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రాస్తారోకోలు ధర్నాలు చేస్తుందో తెలియడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు రైతులకు భరోసా, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గగ్గోలు పెడుతుందా అర్థం కావడంలేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవని దేశవ్యాప్తంగా అది ఒక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డు రాలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే అతి త్వరలో రేషన్ కార్డు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని తమ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందించడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న పోచమ్మ గుడి పరిశీలన





కాంగ్రెస్ పార్టీ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ లోనీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్మాణంలో ఉన్న పోచమ్మ దేవాలయాన్ని ఆదివారం రోజు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో,దేవాలయ కమిటీ సభ్యులుమాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ దేవర్ల జగదీష్, శాలివాహన సంఘం అధ్యక్షుడు నర్సింహా, రాజశేఖర్, శ్రీనివాసులు, బాలసాయిలు, లక్ష్మయ్య, బాలగౌడ్, హరీష్, మహేష్, కుమార్, సంతోష్, బాలస్వామి, రాములుశాలివాహన సంఘం సభ్యులు, మహిళలలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ట్రస్టు చైర్మన్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండల కేంద్రము లోనీ ఇస్రాయిపల్లి నర్సమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయాన్ని గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, పోతిగంటి యాదయ్య , విటల్, బొజ్జం మహేష్, రవి, శీను, శివ, జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి 3000 రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గ మండలాల బిజెపి అధ్యక్షుల నియామకం

**అగ్నిధార న్యూస్ మంథని** :భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా జాతీయ,రాష్ట్ర పార్టీ సూచనమేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోనీ అన్ని మండలాల అధ్యక్షులు , జిల్లా కాన్సిల్ సభ్యులను నియమించి ఉత్తర్వులు జారీచేసింది. మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ ,మంథని మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్ , కమన్పూర్ మండల అధ్యక్షులు కొయ్యాడ సతీష్ ,రామగిరి మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్, ముత్తారం మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి, మల్హార్ రావు మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ , మహా ముత్తారం మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ,కాటారం మండల అధ్యక్షులు పాగే రంజిత్ ,మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంషెట్టి మనోజ్ ,పలిమెల మండల అధ్యక్షులు జనగామ ప్రభాకర్ లు , జిల్లా కాన్సిల్ సభ్యులు గా మంథని పట్టణం బోగోజు శ్రీనివాస్ ,మంథని మండలం తోట మధుకర్,కామన్పూర్ మండలం జంగేపల్లి అజయ్ ,రామగిరి మండలం తోట్ల రాజు కుమార్, ముత్తారం మండలం పెయ్యాల కుమార్, మల్హార్ రావు మండలం మల్కా మోహన్ రావు, మహా ముత్తారం మండలం పిలమరి సంపత్, కాటారం మండలం బొమ్మన భాస్కర్ రెడ్డి,మహాదేవ్ పూర్ మండలం ఆకుల శ్రీధర్,పలిమెల మండలం కోయల్కర్ నిరంజన్.మండలాల అధ్యక్షులుగా , జిల్లా కాన్సిల్ సభ్యులు గా పత్రికాముఖంగా తెలిపారు. అదేవిధంగా నూతనంగాఎన్నికైన మండల అధ్యక్షులు, జిల్లా కాన్సిల్ సభ్యులు లకు శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే రోజులలో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ,గెలుపే లక్షయంగా ముందుకు తీసుకువెళ్లాలని పెద్దపల్లి జిల్లా బిజెపి జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న భూమయ్య వారిని కోరారు.

# ఉచిత నీటి శుద్ధి కేంద్రం

**ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్.**
**తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**








**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** : వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కుప్పగండ్ల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించిన రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ.3,00,000 మూడు లక్షలతో నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఆదివారం ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది.ఈ సందర్భంగాటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని,గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయం అని,అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజల ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడొద్దని నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని,ఇంకా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు భవిష్యత్ లో కూడా ఇంకా పెద్ద ఎత్తున అందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు మాట్లాడుతూ,కుప్పగండ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి పదిహేను రోజులలో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి మా సమస్యను తీర్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు , మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్త దిన పత్రికలు



క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండల పరిధిలోని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రజాపక్షం మరియు వివిధ వార్త పత్రికల నూతన సంవత్సర క్యాలెండర్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్త పత్రికలు ప్రజలకు,ప్రభుత్వానికి అనుసంధాన కర్తలన్నారు.నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వార్తాపత్రికలు ప్రజాపక్షం దినపత్రికకు పత్రిక రంగంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.ప్రజాపక్షం తెలుగు జాతీయ దినపత్రిక గొప్ప ప్రజా ఆదరణ పొందగలిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యలు వెలికి తీసి ప్రజలకు అతి దగ్గరగా చేరువయ్యే విధంగా పనిచేయాలని పత్రికలకు దోకూరి ప్రభాకర్ రెడ్డి సూచించారు.ప్రజాపక్షం నూతన సంవత్సర క్యాలెండర్ అత్యంత అద్భుతమైన రీతిలో ప్రచురించారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డితో పాటు ప్రజాపక్షం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో వేల్జాల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎం.ఏ అజీజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మైనారిటీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఆరీఫ్, నాయకులు వద్దే రాజు, పేరుమల్ల రమేష్, అంజనేయులు, రహమాత్ ,అఫ్తాబ్ ,ప్రజాపక్షం విలేఖరి మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రంగం



**హైదరాబాద్** : తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రంగం సిద్ధమవుతోంది. ఈనెల 26వ తేదీ నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈలోపే అర్హులను గుర్తించే దిశగా సర్కార్ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవలనే మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఇందుకు అనుగుణం గా?. జిల్లాల వారీగా కొత్త కార్డులకు ఎవరు అర్హులుగా ఉన్నారనే దానిపై పౌరసరఫరాల శాఖ కసరత్తు చేపట్టింది. ఈ మేరకు ప్రాథమిక వివరాలతో కూడిన జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఎంతో కాలంగా కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో అనేక మంది దరఖాస్తులు ఇచ్చారు. నిర్ణీత ఫామ్ లో కాకుండా? తెల్ల కాగితంపైనే రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ ఇచ్చారు. అయితే వీటి విషయంలో సర్కార్ నుంచి అధికారికంగా క్లారిటీ రాలేదు. అయితే తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లో మాత్రం?.సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించింది. దీంతో సరికొత్త పద్ధతిలో కొత్త రేషన్ కార్జుల జారీ ప్రక్రియ షురూ కానుంది.గత కొద్ది రోజుల కిందటే రాష్ట్రవ్యాప్తంగానూ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించారు. అయితే ఈ వివరాల ఆధారంగా? పౌరసరఫరాల శాఖ ప్రాథమిక జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు 6 లక్షలకుపైగా కుటుంబాలు కొత్త కార్డులకు అర్హమైనవిగా గుర్తించింది. ఈ జాబితాలు ఇప్పటికే జిల్లాలకు చేరినట్లు తెలిసింది.పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసిన ప్రాథమిక జాబితాలను జిల్లా అధికారులు పరిశీలిస్తారు. గ్రామాలవారీగా లిస్టులను పంపుతారు. ఈ జాబితాలను గ్రామసభల ముందు ఉంచుతారు. పట్టణాల్లో అయితే బస్తీ సభల్లో ఉంచుతారు. ఇక్కడ లిస్ట్ ను చదివి వినిపించి?. ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారవుతుంది. ఈ ప్రక్రియ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఈ లిస్టులను జిల్లా కలెక్టర్లకు చేరుతాయి. కలెక్టర్లు పంపే లిస్ట్ ఆధారంగా పౌరసరఫరాల శాఖ? కొత్త కార్డులను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ జనవరి 26న నుంచి ప్రారంభమవుతుంది.ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు మార్పు చేర్పుల దరఖాస్తులను ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. పెళ్లి అనంతరం పుట్టింటి కార్డులో పేరు తొలిగించి, అత్తింటి కార్డుల్లో పేర్లు జోడించాలని దరఖాస్తు చేసుకున్నారు. వీటి విషయంలో కూడా సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు రేషన్ కార్డుల డిజైన్ సైతం మారనుంది. గతంలో ఎలక్ట్రానిక్ రూపంలో కార్డులు జారీ చేశారు. ప్రస్తుతం రీడిజైన్ చేసి ఫిజికల్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తెలుస్తోంది.

## బిజినెస్

### చిన్న మొక్కలు పెంచండి.. నెలకు రూ. 40 వేలకుపైగా సంపాదించండి



ప్రస్తుత రోజుల్లో అనేక మంది వారి ఇళ్లల్లో పచ్చదనాన్ని పెంచుకోవడానికి ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో కొత్త మార్గాలను అన్వేషిస్తూ చిన్న మొక్కలు, చెట్లను కొనుగోలు చేసి ఇంట్లో పెంచుకుంటున్నారు. ఇలా మొక్కలు పెంచుకోవడం వల్ల వారి ఇళ్లు మరింత ఆకర్షణీయంగా మారడంతోపాటు మొక్కల ద్వారా ఆక్సిజన్ కూడా లభిస్తుంది. ఈ మొక్కలు వారి ఇంట్లో కాంతి, స్వచ్ఛతను పెంచుతాయి.

**ఒత్తిడిని తగ్గించడానికి కూడా...**

ఇంట్లో వాతావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడానికి, గాలి శుద్ధీకరణలో సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గించడానికి కూడా చిన్న మొక్కలు చాలా బాగా పని చేస్తాయి. దీంతో అనేక మంది నగరవాసులు చిన్న మొక్కలు పెంచుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఈ చిన్న మొక్కల ద్వారా బిజినెస్ కూడా చేయవచ్చు. దీని ద్వారా నెలకు 40 వేలకుపైగా సంపాదించే అవకాశం ఉంది. అది ఎలా అనేది ఇక్కడ తెలుసుకుందాం.

**చిన్న కూండీలతోపాటు**

ఈ వ్యాపారం చేసేందుకు మీరు చిన్న మొక్కల విత్తనాలను కుండీలలో నాటి పెంచాల్సి ఉంటుంది. ఈ క్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న హౌస్ ప్లాంట్స్, సుక్యులెంట్స్, మినీ చెట్లు వంటి అనేక అరుదైన మొక్కల విత్తనాలను తీసుకొచ్చి పెంచితే వాటిని అమ్ముకునేందుకు సిద్ధం చేసుకోవచ్చు. దీనికోసం మీరు చిన్న కూండీలతోపాటు మట్టి, విత్తనాలను సేకరించాల్సి ఉంటుంది. దీని కోసం మీరు హోల్ సేల్ విధానంలో కుండీలను తెచ్చుకుంటే తక్కువ ధరకు లభిస్తాయి. లేదా ప్లాస్టిక్ ఖాళీ వాటర్ బాటిల్స్ సేకరించి వాటిని కుండీలుగా తయారు చేసుకున్నా కూడా మీకు ఖర్చు మరింత తగ్గుతుంది. ఈ వ్యాపారాన్ని మీరు ఎక్కడైనా ప్రారంభించవచ్చు. మీకు 20 చిన్న కుండీలు పట్టే స్థలం ఉంటే సరిపోతుంది. కానీ మొక్కలను పెంచే ప్రాంతం సూర్యరశ్మి పడే విధంగా ఉండాలి. పెంట్ హౌస్ లాంటివి ఉండే ప్రాంతం మరింత సౌకర్యంగా ఉంటుంది. ఈ క్రమంలో మీరు పెరిగిన చిన్న మొక్కలను మార్కెట్లో అమ్మడం ద్వారా లాభాలను గడించవచ్చు. ఇలాంటి మొక్కలను మార్కెట్లో సాధారణంగా కనీసం రూ.100 నుంచి రూ. 500 వరకు సేల్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఉదాహరణకు మీరు రోజుకు 200 రూపాయల మొక్కలను 10 అమ్మినా కూడా మీకు నెలకు రూ. 40 వేలకుపైగా లాభం వచ్చే అవకాశం ఉంది.

**మార్కెటింగ్ ద్వారా..**

మీకు ఆసక్తి ఉంటే మరిన్ని ఎక్కువ మొక్కలను పెంచి మార్కెట్లో సేల్ చేస్తే మరింత లాభం వస్తుంది. పెంచిన మొక్కల మార్కెటింగ్ కోసం మీరు ఆన్లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో మొక్కలపై వీడియోలను తీయవచ్చు. సోషల్ మీడియాలో ఈ మొక్కల గురించి పోస్టులు కూడా చేయవచ్చు. దీంతోపాటు వర్క్‌షాప్స్ నిర్వహించడం, అలాగే కస్టమర్లకు ప్రత్యేకమైన ఆఫర్లు అందించడం ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరించుకోవచ్చు.

# యూఎస్ డాలర్ బలోపేతం

## భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.44,396 కోట్ల ఉపసంహరణ..!

దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) ఈ నెలలో రూ.44,396 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. దేశీయంగా కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటాయన్న అంచనాల మధ్య అమెరికా డాలర్, యూఎస్ బాండ్లు బలోపేతం కావడంతో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తున్నారు. గత నెలలో రూ.15,446 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. దేశీయ, అంతర్జాతీయ ఒడిదొడుకుల నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఇండియా మేనేజర్ రీసెర్చ్- అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాత్సవ స్పందిస్తూ 'ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతున్నా కొద్దీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తూనే ఉంటారు. ఆర్థిక వృద్ధిరేటుపై అనిశ్చితి, బలహీన ఆర్థిక ఫలితాలు దీనికి దోహద పడతాయి' అని వ్యాఖ్యానించారు. ఈ నెల 17 వరకూ ఎఫ్‌పీఐలు రూ.44,396 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెల రెండో తేదీ మినహా ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో షేర్లు విక్రయిస్తూనే ఉన్నారు. జియోజిత్ ఫైనాన్సియల్





సర్వీసెస్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిస్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ 'అమెరికా డాలర్ బలోపేతం కావడం, యూఎస్ బాండ్ల విలువ పెరగడం వల్ల ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో వాటాలను విక్రయించడానికి కారణం. యూఎస్ డాలర్ ఇండెక్స్ 109 ఎగువన, పదేండ్ల గడువు గల యూఎస్ బాండ్ల విలువ 4.6 శాతం వృద్ధి చెందడం వల్లే భారత్ వంటి అత్యంత ఖర్చుతో కూడుకున్న మార్కెట్ నుంచి ఎఫ్‌పీఐలు వాటాలను ఉపసంహరించడానికి కారణం' అని చెప్పారు.

యూఎస్ బాండ్లు ఆకర్షణీయంగా ఉండటంతో డెట్ మార్కెట్ నుంచి కూడా ఎఫ్‌పీఐలు నిధులు ఉపసంహరిస్తున్నారు. డెట్ మార్కెట్లో సాధారణ పరిమితి రూ.6,176 కోట్ల నుంచి ఎఫ్‌పీఐలు రూ. 4,848 కోట్లు ఉపసంహరించారు. దేశీయంగా వినియోగం వృద్ధి చెందడంతోపాటు మౌలిక వసతుల ప్రాజెక్టులపై పెరుగుతున్న పెట్టుబడులు, జీడీపీ వృద్ధి, కార్పొరేట్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో వృద్ధి ఉంటే దేశీయ మార్కెట్లోకి ఎఫ్‌పీఐ పెట్టుబడులు వస్తాయని వాటర్ ఫీల్డ్ అడ్వైజర్స్ లిస్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ డైరెక్టర్ విపుల్ భోవర్ అంచనా వేశారు. విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో పెట్టుబడులపై ఆచితూచి స్పందించే వైఖరి అనుసరిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కేవలం రూ.427 కోట్ల విదేశీ పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. గతేడాది రూ.1.71లక్షల కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు వచ్చాయి. అమెరికా, బ్రిటన్, ఈయూ వంటి కేంద్రీయ బ్యాంకులు వడ్డీరేట్లు పెంచిన 2022లో దేశీయ మార్కెట్ల నుంచి రూ.1.21లక్షల కోట్ల పెట్టుబడులను ఎఫ్‌పీఐలు ఉపసంహరించారు.

# ఇన్ఫీ టీసీఎస్‌లకు భారీ లాస్

## టాప్-10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.1.71లక్షల కోట్లు ఆవిరి!

గతవారం దేశీయ స్టాక్‌మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.71,680.42 కోట్లు ఆవిరైంది. ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 759.58 పాయింట్లు (0.98శాతం), ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 228.3 పాయింట్లు (0.97 శాతం) నష్టంతో ముగిశాయి. బీఎస్ఈ-10 సంస్థల్లో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసె (టీసీఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పతనమైంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,948.4 కోట్ల నుంచి రూ.7,53,678.38 కోట్లకు పతనమైంది. ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు వెల్లడించిన తర్వాత శుక్రవారం ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు ఆరు శాతం నష్టపోయాయి. టీసీఎస్ ఎం-క్యాప్




రూ.50,598.95 కోట్లు పతనమై రూ.14,92,714.37 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.20,605.92 కోట్లు కోల్పోయి రూ.5,53,152.52 కోట్లతో సరిపెట్టుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,005.84 కోట్ల నష్టంతో రూ.8,65,495.17 కోట్లకు పడిపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.15,640.8 కోట్ల నష్టంతో రూ.12,51,799.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,880.51 కోట్లు కోల్పోయి రూ.5,50, 702.93 కోట్లకు పరిమితమైంది. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.79,773.34 కోట్ల వృద్ధితో రూ.17,60,967.69 కోట్లకు పెరిగింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.18,697.08 కోట్లు పుంజుకుని రూ.6,81,930.22 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.9,993.5 కోట్లు పెరిగి రూ.5,40,724.05 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.7,080.98 కోట్లు పెరిగి రూ. 9,27,014.97 కోట్లకు చేరింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అతిపెద్ద సంస్థగా నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్‌యూఎల్, ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

## స్పోర్ట్స్

## ధోని, కోహ్లి చేయలేదు..

# 17 ఏళ్ల తర్వాత రోహిత్ సై

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ బ్యాట్ పట్టుకున్నాడు. కాళ్లకు ప్యాడ్స్ కట్టుకున్నాడు. హెల్మెట్ నెత్తిన పెట్టుకొని అందులోని నుంచి బౌలర్లను ఉరిమి చూస్తున్నాడు. చేతికి గ్లౌజ్ వేసుకొని బ్యాట్‌ను ఝుళిపిస్తున్నాడు. డిఫెన్స్‌ను మెరుగుపర్చుకుంటూనే.. తనదైన స్ట్రోక్‌ప్లేతో ఆకట్టుకుంటున్నాడు. బౌలింగ్‌కు దిగిన ప్రతి బౌలర్‌ను బాదిపారేస్తున్నాడు. ముంబై జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌లో ఇదే హైలైట్‌గా మారింది. ఆ టీమ్ తరఫున బరిలోకి దిగేందుకు రెడీ అవుతున్నాడు హిట్‌మ్యాన్. 17 ఏళ్లలో దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని, కింగ్ విరాట్ కోహ్లి చేయని పని రోహిత్ చేస్తున్నాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..

**అడుగు దూరంలో..!**

రంజీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు రోహిత్ శర్మ. ముంబై జట్టు ట్రెయినింగ్ సెషన్‌లో జాయిన్ అయిన హిట్‌మ్యాన్ తీవ్రంగా చెమటోడ్చుతున్నాడు. అసలే ఫామ్ కోల్పోయి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌ల్లో దారుణ ప్రదర్శనలతో తీవ్ర విమర్శలపాలయ్యాడు. దీనికి తోడు




రిటైర్మెంట్, కొత్త కెప్టెన్ అంటూ టీమిండియా గురించి, అలాగే రోహిత్ కెరీర్‌పై అనేక రూమర్స్ పుట్టుకొస్తున్నాయి. వీటన్నింటికీ ఒక్క పెర్ఫార్మెన్స్‌తో సాలిడ్ ఆన్సర్ ఇవ్వాలని అతడు డిసైడ్ అయ్యాడు. రంజీల్లో అదరగొట్టి తన బ్యాట్ పవర్ తగ్గలేదని ప్రూవ్ చేసే పనిలో పడ్డాడు. ఇదే క్రమంలో అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు. 17 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడనున్న టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ నిలవనున్నాడు.

**బీసీసీఐ నిబంధన!**

జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌కు రెడీ అవుతున్నాడు రోహిత్. ఈ మ్యాచ్‌తో దశాబ్దంన్నర తర్వాత రంజీ క్రికెట్ ఆడిన భారత సారథిగా అతడు నిలవనున్నాడు. లెజెండ్ ధోని, మాజీ కెప్టెన్ కోహ్లి గత 17 ఏళ్లలో రంజీల్లో ఆడలేదు. మూడు ఫార్మాట్లలో ఆడుతూ బిజీగా ఉండటం, ఐపీఎల్‌లోనూ ఆడాల్సి రావడం, మధ్యలో రెస్ట్ తీసుకోవడం.. తదితర కారణాల వల్ల వాళ్లిద్దరూ దేశవాళీలకు దూరమయ్యారు. అయితే బ్యాటర్ల ఫెయిల్యూర్, టీమ్ వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉన్న ప్రతి ప్లేయర్ డొమెస్టిక్ క్రికెట్ ఆడాల్సిందేనంటూ ఇటీవల కఠినమైన నిబంధన తీసుకొచ్చింది బీసీసీఐ. దీంతో హిట్‌మ్యాన్ రంజీ బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్నాడు.

## చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఫామ్‌లోకి వస్తడు.. దంచికొడుతడు : సురేశ్ రైనా

ఇటీవల పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ త్వరలో జరిగే చాంపియన్స్ ట్రోఫీ లో భారీగా పరుగులు సాధించి మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆశాభావం వ్యక్తం చేశాడు. 2019 ప్రపంచకప్ తరహాలోనే బ్యాట్‌తో విశ్వరూపం చూపిస్తాడని పేర్కొన్నాడు. రైనా ఓ స్పోర్ట్స్ చానెల్‌తో మాట్లాడుతూ.. దుబాయి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సూర్యకుమార్ తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డాడు. చాంపియన్స్ ట్రోఫీ కోసం 15 మంది సభ్యులతో భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో సూర్య కుమార్ యాదవ్, ఫాస్ట్ బౌలర్‌కు మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. ఈ క్రమంలో రైనా మాట్లాడుతూ సూర్య కుమార్ 360 డిగ్రీస్ ప్లేయర్ అని.. మ్యాచ్ ఏ దశలోనైనా ఓవర్‌కు తొమ్మిది పరుగులు చేయగలడని చెప్పాడు. బ్యాట్‌తో విభిన్నంగా ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించగలడని.. సూర్యకుమార్ ఉంటే ఎక్స్ ఫ్యాక్టర్‌గా ఉండేవాడని తెలిపాడు. ఇప్పుడు ఆ బాధ్యత అంతా ఫామ్‌లో




లేని టాప్-3 బ్యాట్స్‌మెన్‌పైనే ఉంటుందని చెప్పాడు. ఇక హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్ సూచించాడు. జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా సందేహాస్పదంగా ఉందని.. షమీ తిరిగి వచ్చినా సిరాజ్‌ను ఎంపిక చేస్తే బాగుండేదని చెప్పారు. ఇప్పటికీ సిరాజ్ జట్టులో చోటు సంపాదించగలడని నమ్ముతున్నానని చెప్పాడు. బుమ్రా ఫిట్ కాకపోతే సిరాజ్ జట్టులోకి వచ్చేందుకు అవకాశం ఉందని భావిస్తున్నట్లు తెలిపాడు. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఇద్దరూ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగలరని పేర్కొన్నాడు. బుమ్రా లేకపోతే సిరాజ్ బెస్ట్ చాయిస్‌గా తెలిపాడు. శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడంపై రైనా స్పందించాడు. ఈ నిర్ణయాన్ని విజనరీ స్టెప్‌గా అభివర్ణించాడు. భారత క్రికెట్‌లో సూపర్‌స్టార్ అని.. వన్డేల్లో అద్భుతంగా రాణించాడని ప్రశంసించాడు. యువ ఆటగాడిని ఎలా తీర్చిదిద్దాలో.. గిల్ జట్టుకు ఏం చేయగలడో రోహిత్‌కు తెలుసునని చెప్పాడు. రోహిత్ నేతృత్వంలోని జట్టుకు చాంపియన్స్‌గా నిలిచే సామర్థ్యం ఉందని రైనా తెలిపాడు. దుబాయిలోని పిచ్ కొంచెం నెమ్మదిగా ఉంటుందని.. కానీ, మా జట్టుకు ఏ పరిస్థితిలోనైనా గెలవగల సామర్థ్యం ఉందని స్పష్టం చేశాడు.

### చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..!

**మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..!**




ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దుల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

**వరుసగా మూడోసారి..**

కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా వరుసగా మూడో చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. 2013లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. ఆ జట్టులోనే ఈ ముగ్గురు సైతం ఉన్నారు. టీమిండియా 2017లోనూ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరిన జట్టులోనూ ముగ్గురు ఉన్నారు. తాజాగా ఈ ఏడాది జరుగనున్న ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడనున్నారు. వీరితో పాటు ప్రస్తుత జట్టులో చాంపియన్స్ ట్రోఫీ ఆడిన అనుభవం ఉన్న ఏకైక ఆటగాడు హార్దిక్ పాండ్యా మాత్రమే. హార్దిక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టులో ఉన్నాడు. మిగతా 11 మంది ఆటగాళ్లు తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఆడబోతున్నారు.

# భారీ ప్లాన్‌తో వస్తోన్న విజయ్ కనకమేడల

## స్టన్నింగ్‌గా భైరవం టీజర్ అప్‌డేట్ లుక్

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ భైరవం బెల్లంకొండ శ్రీనివాస్ నారా రోహిత్ మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. తాజాగా టీజర్ అప్‌డేట్ పోస్టర్ వదిలారు.

భైరవం టీజర్‌ను జనవరి 20న అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. మనోజ్, బెల్లంకొండ, నారా రోహిత్ ఒకే ఫార్మాట్‌లో సీరియస్ లుక్‌లో కనిపిస్తూ టీజర్‌పై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు.

థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన లుక్స్, తాజా పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.






## వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌పై

# 'హత్య' మూవీ

దివంగత నాయకుడు, మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌కి సంబంధించి ఓ చిత్రం రాబోతుంది. ఇప్పటికే వైఎస్ వివేకానంద రెడ్డి జీవిత కథ ఆధారంగా వివేకం అనే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన హత్యకు సంబంధించి వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. హత్య అంటూ రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. వైఎస్ వివేకా రాజకీయ, కుటుంబ నేపథ్యం, ఆయన హత్యకు ముందు వెనుక జరిగిన పరిణామాలతో ఈ చిత్రం తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. శ్రీవిద్య బసవ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ధన్య బాలకృష్ణ రవి వర్మ, పూజా రామచంద్రన్, బిందు చంద్రమౌళి, శ్రీకాంత్ అయ్యంగార్, రఘునాథ్ రాజు, శివాజీ రాజా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# చిరంజీవి తర్వాత వెంకటేష్..

సీనియర్ హీరోలలో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ ఇండస్ట్రీకి నాలుగు మూల స్తంభాలుగా చెబుతారు. అయితే ఈ నలుగురిలో చిరు మాత్రమే ఓ అరుదైన రికార్డును అందుకోగా, తాజాగా ఆ జాబితాలోకి వెంకటేష్ ఎంట్రీ ఇచ్చాడు. బాలకృష్ణ, నాగార్జున ఇంకా ఆ రికార్డును అందుకోకపోవడం గమనార్హం. వాస్తవానికి తన యాక్టింగ్ తో క్లాస్ తో కన్నీళ్లు, మాస్ తో విజిల్స్ వేయించే వెంకీ మామ ఈ రికార్డు అందుకోవడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇంతకీ ఆ రికార్డు ఏంటంటే.. టాలీవుడ్ నుండి సీనియర్ హీరోలలో రూ. 200 కోట్ల బాక్సాఫీస్ క్లబ్ లోకి అడుగుపెట్టింది కేవలం చిరంజీవి మాత్రమే. ఆయన సైరా నరసింహారెడ్డి మూవీ ప్రపంచ వ్యాప్తంగా 244 కోట్లు, వాల్తేర్ వీరయ్య 232 కోట్లతో రెండు సార్లు ఈ అరుదైన రికార్డును అందుకున్నాయి. ఆ తర్వాత ఇంకా ఏ సీనియర్ హీరో ఈ ఫీట్ ని అందుకోలేకపోయారు. మాస్ పల్స్ బాగా తెలిసిన బాలకృష్ణ కూడా ఈ రికార్డును సాధించలేకపోయాడు. ఆయన వీర సింహారెడ్డి రూ. 132 కోట్లు, అఖండ రూ. 132 కోట్లతో హయ్యెస్ట్ గ్రాసర్స్ గా నిలిచాయి. నాగార్జున ఈ రికార్డులకు చాలా దూరంలో ఉన్నాడు. కానీ ఈ సంక్రాంతి విన్నర్ వెంకీ మామ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. సినిమా టైమింగ్‌లు బాలయ్య రికార్డులను చెరిపేస్తూ.. వెంకటేష్ రూ. 200 కోట్ల క్లబ్ లోకి అడుగు పెట్టనున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఐదు రోజుల్లోనే రూ. 161 కోట్లు కొల్లగొట్టింది. మరో వారం రోజుల్లో ఈ సినిమా రూ. 200 కోట్లు క్రాస్ చేయడం కేక్ వాక్ అంటున్నారు ట్రేడ్ పండితులు. దీంతో చిరు తర్వాత రూ. 200 కోట్ల క్లబ్ లోకి ఎంటర్ కానున్న రెండో సీనియర్ హీరోగా వెంకటేష్ రికార్డ్ సాదించనున్నాడు.



# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది

**- మీనాక్షి చౌదరి**

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com